సాక్షి
పశ్చిమగోదావరి
గురువారం : 22 : మే : 2025



ఏలూరులో ఘరానా మోసగాడు

ఏలూరుకు చెందిన మోసగాడు బెంగళూరు, హైదరాబాద్ తో సహా ఏలూరు పరిసర ప్రాంతాల్లో అనేక మందిని మోసం చేసి భారీగా డబ్బులు కాజేశాడు. 8లో ▸



హడలెత్తిన భీమడోలు

మంగళవారం అర్ధరాత్రి భీమడోలు హడలిపోయింది. వరుస ప్రమాదాలతో ఉలిక్కిపడ్డారు. ఈ ప్రమాదాల్లో ఒక యువకుడు మృతిచెందగా.. పది మంది గాయపడ్డారు. 8లో ▸

హనుమద్ వాహన సేవ



గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు హనుమద్ వాహనంపై స్వామికి తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. 8లో ▸

న్యూస్‌రీల్

టీచర్ల బదిలీలకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు



యూటీఎఫ్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ గోపిమూర్తి

భీమవరం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) భీమవరం కార్యాలయంలో బుధవారం ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి హెల్ప్‌డెస్క్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఎస్ విజయ రామరాజు, ఏకేవీ రామభద్రం మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ విషయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రంలో ఉపాధ్యాయులు ఆన్‌లైన్ అప్లికేషన్స్ ఉచితంగా చేయించుకోవడమేగాక ఏమైనా అనుమానాలు ఉంటే నివృతి చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సీహెచ్ పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కె.రామకృష్ణ ప్రసాద్, జి.రామకృష్ణంరాజు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష



భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

భీమవరం: భీమవరంలో బుధవారం ఏపీ ఈఏపీసెట్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష 5 కేంద్రాల్లో నిర్వహించారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 170 మందికి 164 మంది విద్యార్థులు, మధ్యాహ్నం 170 మందికి 165 మంది హాజరయ్యారు. విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 110 మందికి 104, మధ్యాహ్నం 110 మందికి 106 మంది హాజరు కాగా.. విష్ణు ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 87 మందికి 83, మధ్యాహ్నం 87 మందికి 84 మంది హాజరయ్యారు. డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 100 మందికి 96 మంది, మధ్యాహ్నం 100 మందికి 96 మంది హాజరు కాగా డీఎన్నార్ అటానమస్ కళాశాలలో ఉదయం 100 మందికి 98 మంది, మధ్యాహ్నం 100 మందికి 98 మంది హాజరయ్యారు.

‘దీపం’తో పేదింట వెలుగులు



లబ్ధిదారుడి ఇంట్లో టీ కాస్తున్న ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్

భీమవరం (ప్రకాశంచౌక్): దీపం పథకం పేదింట మహిళల్లో వెలుగులు నింపిందని పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. బుధవారం ఆయన భీమవరం దుర్గాపురంలో దీపం పథకం లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి దీపం పథకం ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు. పేద మహిళలకు ఆర్థిక ప్రయోజనం కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆయన వెంట కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఉన్నారు.

ఐరన్, సిమెంట్ బస్తాల చోరీ వాస్తవమే


సాక్షి స్పందన

దెందులూరు: జిల్లాలో పేదల గృహ నిర్మాణ కాలనీల్లో ఇళ్ల నిర్మాణ సామగ్రి దొంగతనాలు, దుర్వినియోగం జరిగాయని జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.సత్యనారాయణ చెప్పారు. బుధవారం ఏలూరులో తన కార్యాలయంలో సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనంపై స్పందించారు. దెందులూరు గృహ నిర్మాణ శాఖ గొడౌన్ నుంచి స్టీల్, నూజివీడు గోడౌన్‌లో డోర్స్, కిటికీలు, స్టీల్, ఎలక్ట్రికల్ సామాన్లు చోరీకి గురయ్యాయన్నారు.

ఏలూరులో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ

నూజివీడు: ఏలూరులో బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనుండటం ఈ ప్రాంతానికి వరమని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. నూజివీడులో మాట్లాడుతూ దూరవిద్య ద్వారా చదువుకునేలా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

రూ. 175 కోట్లు తాగించాల్సిందే!



మద్యాన్ని ఏరులై పారించి సంపదను సృష్టించుకునే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. జిల్లాకు రూ.175 కోట్ల నెలవారీ లక్ష్యం నిర్ణయించి ఆ మేరకు అమ్మకాలు పెంచుకునే పనిలో పడింది. లక్ష్యాన్ని చేరుకునేందుకు నిబంధనలకు నీళ్లొదిలేసింది. అనధికార పర్మిట్ రూంలు, బెల్టు షాపులు, నైట్ పాయింట్ల పేరిట పగలూ రాత్రీ తేడా లేకుండా ప్రజల్ని మద్యం మత్తులో ముంచుతోంది.

- మద్యంతో సంపద సృష్టి
- జిల్లాల వారీగా ఎక్సైజ్ శాఖకు నెలవారీ టార్గెట్లు
- తాగించాల్సిందేనంటూ ఉన్నత స్థాయి నుంచి ఒత్తిడి
- అనధికార పర్మిట్ రూంలు, విచ్చలవిడిగా బెల్టుల ఏర్పాటు
- 6 నెలల్లో 24 శాతం లిక్కర్, 79 శాతం పెరిగిన బీర్ల అమ్మకాలు



మద్యం దుకాణంలో లూజ్ సేల్స్

సాక్షి, భీమవరం: జిల్లాలో 193 మద్యం దుకాణాలు ఉండగా రోజుకు సుమారు రూ.4 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. గతేడాది అదే నెలలో జరిగిన మద్యం అమ్మకాలపై 20 శాతం పెంచేలా టార్గెట్లు విధించగా ఇప్పుడు భారీగా పెంచేసింది. పశ్చిమగోదావరి జిల్లాకు నెలకు రూ.175 కోట్ల అమ్మకాలు చేయాలని నిర్దేశించింది. ఈ మేరకు రోజుకు రూ.6 కోట్ల వరకు మద్యం అమ్మకాలు చేయాలి. లక్ష్యాన్ని చేరుకునేలా ఎక్సైజ్ అధికారులపై ఉన్నత స్థాయి నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి. రోజువారీ సమీక్షలతో ఉక్కిరిబిక్కిరవుతున్న అధికారులు లక్ష్యాన్ని చేరేందుకు నిబంధనల అమలులో చూసీచూడనట్లు ఉంటున్నారు. సిండికేట్ల ఇష్టారాజ్యంగా మారింది. ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా ఇప్పటికే మద్యం బాటిల్‌పై అదనంగా రూ.10 వరకు ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. ఒక్కో షాపు పరిధిలో రెండు నుంచి ఐదు వరకు బెల్టులు నిర్వహిస్తున్నారు. షాపుల వద్దనే మద్యం సేవించేందుకు టేబుళ్లు, కుర్చీలతో సిట్టింగ్ ఏర్పాట్లు, మంచింగ్ కోసం ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, సోడా, డ్రింక్, వాటర్ బాటిళ్లు, వాటర్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. లూజ్ సేల్స్, నైట్ పాయింట్ల పేరిట చాలా చోట్ల మద్యం అమ్మకాలు చేస్తున్నారు.

భారీగా పెరిగిన అమ్మకాలు

కూటమి పాలనలో జిల్లాలోని ఆరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగిపోయాయి. ప్రైవేట్ పాలసీ వచ్చిన గత ఏడాది అక్టోబరు 16 నుంచి ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకూ 9,42,129 కేసుల లిక్కర్, 3,86,035 కేసుల బీర్లు అమ్మకాలు జరిగాయి. గత ప్రభుత్వంలో 2023 అక్టోబరు 16 నుంచి 2024 మార్చి నెలాఖరు వరకూ 7,60,837 కేసుల లిక్కర్, 2,16,535 కేసుల బీర్ల అమ్మకాలు మాత్రమే జరగడం గమనార్హం. గతంతో పోలిస్తే ప్రైవేట్ పాలసీ వచ్చాక 24 శాతం మేర లిక్కర్, 80 శాతం మేర బీర్ల అమ్మకాలు పెరిగాయి. వీటిని మరింత పెంచుకునేందుకు భారీగా టార్గెట్లను నిర్దేశిస్తోంది.

శాంతి భద్రతలకు విఘాతం

అమ్మకాలు పెంచుకునేందుకు ప్రభుత్వం నిబంధనలకు గాలికొదిలేస్తుండటంతో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఇటీవల తణుకు ఉండ్రాజవరం గణేష్‌చౌక్ ప్రాంతంలోని మద్యం దుకాణం వద్ద నైట్‌పాయింట్ పేరిట అనధికారికంగా తెల్లవార్లు మద్యం అమ్మకాలు చేశారు. అర్ధరాత్రి మద్యం కోసం వచ్చిన వ్యక్తికి సిబ్బంది మధ్య వివాదం చోటుచేసుకుంది. మద్యం కొనుగోలుకు వచ్చిన వ్యక్తి సిబ్బందిపై రాడ్‌తో దాడిచేసి తీవ్రంగా గాయపర్చాడు. వేల్పూరులోని మద్యం దుకాణం కాంపౌండ్‌లో అనుమానాస్పద రీతిలో వ్యక్తి మృతిచెందడం వివాదస్పదమైంది. గతంలో ఊరికి దూరంగా ఉన్న దుకాణాలు ఇప్పుడు జనావాసాల మధ్యలోకి వచ్చాయి. మందుబాబుల ఆగడాలతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.

గత ప్రభుత్వంలో..

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ మద్యం పాలసీని తెచ్చి నిర్దిష్ట వేళల్లో మాత్రమే అమ్మకాలు చేసేవారు. బెల్టుషాపులు పూర్తిగా అరికట్టారు. షాపుల వద్ద కొనుగోలు చేసి తీసుకెళ్లడమే తప్ప తాగేందుకు వీలు లేకుండా చేశారు. ఎమ్మార్పీకి మించి అధిక ధరల ఊసే లేదు. నాడు మద్యంపై వచ్చే ఆదాయం మొత్తం ప్రభుత్వ ఖజానాకు చేరి ప్రజావసరాలకు ఉపయోగపడితే.. నేడు అధిక ధరలు, బెల్టు షాపుల రూపంలో కూటమి నేతలు, సిండికేట్ల జేబుల్లోకి వెళ్తుండడం గమనార్హం. అప్పట్లో ఊరి చివర ఎక్కడో ఉన్న మద్యం దుకాణాలు ఇప్పుడు జనావాసాల్లోకి వచ్చేశాయి.

యోగాతో ఆరోగ్యం



యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం (ప్రకాశంచౌక్): యోగా ఆరోగ్యవంతమైన నవసమాజ నిర్మాణానికి దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాకు కొంత సమయం కేటాయించాలని కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆడిటోరియంలో ×యోగాంధ్ర–2025÷ కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని కలెక్టరు ప్రారంభించారు. మే 21 నుంచి జూన్ 21 వరకు జరిగే యోగాంధ్ర–2025 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కలెక్టరు చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయాం అస్మి, జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామ స్థాయిలో యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు, చిక్కాల అంబికలు వివిధ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానంపై పూర్తి అవగాహన కల్పించారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షకు 51 శాతం హాజరు

భీమవరం: బుధవారం టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షకు 51.84 శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ చెప్పారు. ఇంగ్లీష్ పరీక్షకు 1,057 మంది హాజరుకావాల్సివుండగా 548 మంది హాజరయ్యారన్నారు. ఎస్ఎస్‌సీ(ఏపీ ఓఎస్ఎస్) పబ్లిక్ పరీక్షకు 193 మందికి 136 మంది, ఇంటర్మీడియట్(ఏపీ ఓఎస్ఎస్) పరీక్షకు 481 మందికి 407 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.

చిన వెంకన్న హుండీ ఆదాయం రూ.3.92 కోట్లు



హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ హుండీల నగదు లెక్కింపు ప్రమోద కల్యాణ మండపంలో బుధవారం కట్టుదిట్టమైన భద్రత నడుమ జరిగింది. లెక్కింపులో శ్రీవారికి భారీగా ఆదాయం సమకూరింది. గత 34 రోజులకు నగదు రూపేణా స్వామికి రూ. 3,92,94,035 ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ ఎన్వీ సత్యనారాయణ మూర్తి తెలిపారు. కానుకల రూపేణా భక్తులు సమర్పించిన 556 గ్రాముల బంగారం, 8.100 కేజీల వెండితో పాటు, అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. లెక్కింపులోకి రాని రద్దయిన పాత రూ.2000, రూ.1,000, రూ.500 నోట్ల ద్వారా రూ.66,500 లభించినట్టు చెప్పారు.

నిమ్మల జైలుకు వెళ్లలేదా?

- కోర్టులో కేసులున్న వారంతా నేరగాళ్లు కాదు
- వైఎస్సార్‌సీపీ పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుడాల గోపి, చెల్లెం, వర్మ, నడపన, తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన వారిని ఎలా గౌరవించి మాట్లాడాలో తెలియని దుస్థితిలో మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారని పాలకొల్లు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. ‘ఆ మంత్రి గారు ఎన్నికల ముందు నీకు 15, నీకు 18, నీకు 45 వేలు అంటూ కనిపించిన ప్రతి ఒక్కరికీ నగదు పంపిణీ చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు’ అని జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడింది మంత్రి నిమ్మల రామానాయుడు గురించేనని, ఈ వీడియో నేటికి సోషల్ మీడియాలో ట్రోల్ అవుతుందని గోపి అన్నారు. మంత్రి నిమ్మల సహనం కోల్పోయి జగన్‌మోహన్‌రెడ్డిని ఏకవచనంతో సంభోదించడం అతని అహంకారానికి, గర్వానికి నిదర్శనమన్నారు. కోర్టులో కేసులున్న వారంతా నేరగాళ్లు కాదనే విషయం తెలుసుకోవాలన్నారు. రామానాయుడు గర్వం చూస్తుంటే రాష్ట్రంలో సెకండ్ సీఎంలా ఫీల్ అవుతున్నట్లున్నారని విమర్శించారు. మంత్రి నిమ్మల గతంలో సెంట్రల్ జైలుకు వెళ్లిన విషయం మర్చిపోయారా.. మంత్రి నిమ్మల ఎన్ని ఒత్తిళ్లకు గురిచేసినా యలమంచిలి మండలం ఎంపీటీసీలంతా జగన్‌కు మద్దతుగా ఎంపీపీని గెలిపించుకున్నారన్నారు. రౌడీయిజం చేసి సోషల్ మీడియా, వైఎస్సార్‌సీపీ నాయకులు, మీడియా ప్రతినిధులపై కేసులు బనాయించి బెదిరింపులకు దిగే కొత్త సంస్కృతిని మంత్రి నిమ్మల తీసుకువస్తున్నారన్నారు.

ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ మాట్లాడుతూ.. మీరు జైలుకి వెళ్లివచ్చారు, మీ నాయకుడు చంద్రబాబు 52 రోజులు జైలులో గడిపారు. అంటే మీరిద్దరూ నేరస్తులేనా అని నిమ్మలను ప్రశ్నించారు. సూపర్ 6 అమలు చేయాలని.. అంతే గాని ఇలా బెదిరించి కేసులు పెట్టడం సమంజసం కాదని హెచ్చరించారు. సీనియర్ నాయకులు కుమార దత్తాత్రేయవర్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేకాట శిబిరాలు, కోడి పందేలు, మద్యం సిండికేట్ల నుంచి నెలకు సుమారు రూ.కోటి ఏటీఎంలా మంత్రి నిమ్మలకు ఆదాయం వస్తుందని ఆరోపించారు. జెడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు, యడ్ల తాతాజీ, కర్రా జయసరిత పట్టణ, యలమంచిలి, పోడూరు మండలాల అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, ఉచ్చుల స్టాలిన్, కొర్రపాటి వీరాస్వామి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కోకోకు మద్దతు ధర కల్పించాలి



కోకో రైతు సంఘం కమిటీ సమావేశంలో నినాదాలు చేస్తున్న రైతులు, నాయకులు

ఏలూరు (టూటౌన్): కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఏలూరు అన్నే భవనంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన బుధవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కోకో రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోండలీజ్ కంపెనీ ఎదుట చేసిన మహాధర్నా, దీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈనెల 23న ఏలూరు కలెక్టరేట్‌కు చర్చలకు పిలవడాన్ని ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా రైతులకు మద్దతు ధర ఇచ్చి కోకో రైతులను ఆదుకోవాలని కోరారు. కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంతవరకు కంపెనీలు, ట్రేడర్లు కొనుగోలు చేసిన కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధర వర్తింపజేసి వ్యత్యాసపు ధర చెల్లించాలన్నారు. రైతుల నుంచి కోకో గింజలు సక్రమంగా కొనుగోలు చేయకుండా కంపెనీలు చేస్తున్న మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. కోకో రైతుల సంఘం గౌరవాధ్యక్షుడు సింహాద్రి గోపాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోళ్ల వెంకట సుబ్బారావు, పానుగంటి అచ్యుతరామయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శులు గుదిబండి వీరారెడ్డి, కొసరాజు రాధాకృష్ణ, ఉప్పల కాశీ తదితరులు పాల్గొన్నారు.

క్యూలో పరేషన్

- నిలిచిపోనున్న ఎండీయూ వాహనాలు
- జిల్లాలో 356 వాహనాల ద్వారా రేషన్ సరఫరా



పాలకోడేరు మండలంలో ఎండీయూ వాహనం ద్వారా రేషన్ సరుకుల పంపిణీ (ఫైల్)

భీమవరం: ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీకి కూటమి ప్రభుత్వం మంగళం పాడింది. జూన్ నుంచి రేషన్ కావాలంటే చౌక డిపోకు వెళ్లి పడరాని పాట్లు పడాల్సిందే. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతి ఇంటి వద్దకు రేషన్ సరుకులు ఇచ్చేలా ఎండీయూ ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. దీంతో మహిళలు, వృద్ధులు, వికలాంగులు దూరప్రాంతాలకు వెళ్లి గంటల తరబడి చౌకధరల దుకాణాల వద్ద పడిగాపులు పడాల్సిన అవసరం లేకుండా పోయింది. రేషన్‌సరుకులు ఇంటింటికి అందించడం ద్వారా అనేక మంది ఉపాధి పొందారు. నేటి కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ ఆనవాళ్లు లేకుండా చేయడానికే అన్నట్లు ఇంటింటికి రేషన్ ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పింది. జూన్ నుంచి రేషన్‌షాపుల ద్వారానే రేషన్ పంపిణీ చేపట్టడానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గతంలో రేషన్ డీలర్లు ఏ సమయంలో రేషన్ ఇస్తారో, తూకం ఎలా ఉంటుందో తెలియక ఇబ్బందులు పడేవారు. కొంతమంది రేషన్ డీలర్స్ బియ్యాన్ని తక్కువ ధరకు రేషన్ కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధరలకు అమ్ముకున్న సంఘటనలు అనేకం. ఈ విధంగా అవకతవకలకు పాల్పడిన అనేక మంది రేషన్ డీలర్లను గతంలో ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రేషన్ డిపో రద్దు చేయడం వంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. వీటిని నివారించడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎండీయూ వాహనాలతో ఇంటింటికి రేషన్ సరఫరా ప్రారంభించి ప్రజల మన్ననలు పొందింది.

జిల్లాలో 356 ఎండీయూ వాహనాలు

జిల్లాలోని 20 మండలాల్లో 5,67,671 రేషన్‌కార్డుదారులకు రేషన్ సరుకు అందించేవారు. వీటి కోసం 356 ఎండీయూ వాహనాలు ఏర్పాటు చేశారు. ఎండీయూ వాహనదారులకు ప్రభుత్వం నెలకు రూ.18 వేలు అందిస్తోంది. వీటి ద్వారా ప్రతి నెల సుమారు 8,702 టన్నుల బియ్యం, 567 టన్నుల కందిపప్పు, 300 టన్నుల పంచదార పంపిణీ చేసేవారు. ఇంటివద్దకే రేషన్ సరుకులు రావడంతో ప్రధానంగా వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. గతంలో మాదిరిగా రేషన్ షాపులకు వెళ్లి గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడడం, దూర ప్రాంతం నుంచి బరువులు మోసుకువెళ్లడం వంటి ఇబ్బందులు జగన్ ప్రభుత్వ హయాంలో లేవు. ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ వల్ల జిల్లావ్యాప్తంగా వందలమంది ఎండీయూ వాహన ఆపరేటర్లు, వారి సహాయకులు ఉపాధి పొందారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జిల్లాలోని సుమారు 1,060 రేషన్ డిపోల ద్వారా సరుకులు అందించనున్నారు. దీంతో రేషన్‌కోసం లబ్ధిదారులకు పాట్లు తప్పవు. ఎండీయూ వాహనాలు నిలిచిపోవడంతో అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే దుస్థితి ఏర్పడింది.

రెండు కిలోమీటర్లు వెళ్లాలి



ఇంటింటికి రేషన్ సరుకుల వాహనాలు నిలిపివేస్తే రేషన్ షాపునకు రెండు కిలోమీటర్లు నడిచివెళ్లి బియ్యం తెచ్చుకోవాలి. కూలి పనులు చేసుకుని జీవించే మాలాంటి వాళ్లకు రేషన్ కోసం ఒక రోజు పని మానేయాలి. క్యూలైన్‌లో ఎక్కువ మంది ఉంటే మరో రోజు వెళ్లక తప్పదు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇబ్బందులు తప్పవు.

మెరిపే లక్ష్మీపార్వతి, కోమటిచెరువు, పెనుమంట్ర మండలం

అనారోగ్యంతో ఎలా తెచ్చుకోగలం?



ఇంటికి వచ్చి రేషన్ ఇవ్వడం వల్ల ఐదేళ్లుగా ఎలాంటి ఇబ్బంది లేదు. ఇప్పుడు పాత పద్ధతిలో రేషన్ దుకాణానికి వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే అనారోగ్యంతో బాధపడే నాలాంటి వారికి పరిస్థితి కష్టం. కష్టపడి వెళ్తే వేలిముద్రలు పడడం లేదంటూ మళ్లీ రమ్మనడం పరిపాటి. దీనితో రెండు రోజులు రేషన్ కోసం పడిగాపులు కాయాల్సివస్తుంది.

– కొండేటి మోహన్‌రావు, ఆలమూరు, పెనుమంట్ర మండలం

ఉపాధి కోల్పోతాం



గత ఐదేళ్లుగా ఎండీయూ వాహనంతో రేషన్ సరుకులను మండలంలోని మేడపాడు, అడవిపాలెం గ్రామాల్లో పంపిణీ చేస్తున్నాను. ప్రభుత్వం ఎండీయూ వాహనాలను నిలిపేవయడంతో మాకు ఉపాధికరువై కుటుంబపోషణ దుర్భరంగా మారే అవకాశముంది. ప్రభుత్వం ఎండీయూ వాహన నిర్వాహకులకు ఉపాధి కల్పించాలి.

– పెదపాటి ప్రవీణ్‌కుమార్, మట్లపాలెం, యలమంచిలి మండలం

మా పరిస్థితి ఏంటి?



ఇంతకాలం ప్రజలకు ఇంటింటికీ ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులు ఇస్తే ఇప్పుడు ఉన్నట్టుండి వాహనాలను నిలిపి వేస్తామనడం దారుణం. రేషన్ సరుకుల పంపిణీ ద్వారానే జీవనం సాగించాం. అకస్మాత్తుగా మమ్మల్ని రోడ్డు మీద వదిలేస్తే మా పరిస్థితి ఏంటి. మాకు ఉపాధి చూపించాలి.

– యామల ఆంజనేయులు, శృంగవృక్షం, ఎండీయూ నిర్వహకుడు

క్లుప్తంగా

తిరుమలేశునికి హనుమద్ వాహన సేవ


వేంకటేశ్వరస్వామికి హనుమద్ వాహన సేవ

జంగారెడ్డిగూడెం: స్థానిక గోకుల తిరుమల పారిజా తగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మో త్సవ కార్యక్రమంలో భాగంగా మూడ వరోజు బుధవారం ఉదయం స్వామి వారికి నిత్య ఆరాధన అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ యాగశాలలో బ్రహ్మోత్సవ విశేష హోమాన్ని అనంతరం బలిహరణ కార్యక్ర మాన్ని ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవి కుమార్ ఆచార్యులు, యజ్ఞ బ్రహ్మ పొనంగిపల్లి సత్య పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిపారు. సాయంత్రం 6.30 కు యాగశాలలో హోమ కార్యక్రమం అనంతరం హనుమద్ వాహనంపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తిరు వీధి ఉత్సవాన్ని నిర్వహించారు. నృత్య కళాం జలి నాట్య బృందం విజయవాడ వారిచే సాం స్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

మస్తర్లలో మాయాజాలం


ఉపాధి పనులు చేస్తున్న సిబ్బంది(ఫైల్)

కుక్కునూరు : ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొర వడడంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేసే మస్తర్లలో మాయాజాలం నెలకొంది. మర ణించిన వ్యక్తి పేరును మస్తర్‌లో చేర్చి వేతనం చెల్లించినట్లుగా రికార్డుల్లో చూపించడం చర్చనీ యాంశమైంది. వింజరం పంచాయతీ పరిధిలో 2022వ సంవత్సరంలో మృతి చెందిన మహిళ పేరును ఈ మార్చి నెలలో పనికి వచ్చినట్లుగా చూపి ఉపాధి వేతనం క్రెడిట్ అయినట్లుగా ఆన్‌లైన్ రిపోర్ట్‌లో చూపించారు. మృతి చెందిన వారి పేరున ఎలా మస్తర్లు వేస్తున్నారు, వారి ఫొటోను పని ప్రదేశం నుంచి నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టమ్‌లో ఎలా అప్‌లోడ్ చేశా రన్నది తెలియాల్సి ఉంది. కాగా మస్తర్ల విషయంలో అవకతవకలు చోటు చేసుకోకుం డా కేంద్రప్రభుత్వం (ఎన్‌ఎంఎంఎస్) నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినా ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవ డంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

ముళ్ల పొదల తొలగింపు


ముళ్ల పొదలు తొలగించిన చెరువు కట్ట ప్రాంతం

సాక్షి స్పందన

చాట్రాయి: మండలంలోని పెద్ద చెరువు కట్టపై ఉన్న ముళ్ల చెట్లను ఎట్టకేలకు తొలగించారు. ఈ నెల 10న సాక్షి దిన పత్రికలో ×అడవిని తలపిస్తున్న చెరువు కట్ట₹ శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందిం చారు. ఉపాధీ హామీ పథకంలో భాగంగా కూలీలతో ముళ్ల పొదలను తొలగించారు. దీం తో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హడలెత్తిన భీమడోలు

- అర్ధరాత్రి వరుస ప్రమాదాలు
- యువకుడి మృతి, పది మందికి తీవ్ర గాయాలు


వెంకట రామచరణ్ మృతదేహం

భీమడోలు: మంగళవార అర్ధరాత్రి భీమడోలు హడలిపోయింది. క్షతగా త్రులు, ప్రయాణికుల ఆర్తనాదాలతో, అంబు లెన్స్‌లు, పోలీసుల సైర న్‌లతో ఆ ప్రాంతం దద్ద రిల్లింది. వరుస ప్రమా దాలతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఆగి ఉన్న వ్యాన్‌ను మరో వ్యాన్ ఢీకొనడంతో తణుకుకు చెందిన కోడూరి వెంకట రామచరణ్ (17) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా గుం టూరు జిల్లా తిమ్మలపాలెంకు చెందిన వ్యాన్ డ్రైవర్ మామిడి జయరామ్, భార్య మామిడి ప్రశాంతి క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. ఎస్సై వై.సుధాకర్ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేప ట్టారు. వ్యాన్‌లో ఇరుక్కున దంపతులను బయటకు తీసి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఢీకొన్న మూడు ప్రైవేట్ బస్సులు

అదే సమయంలో వస్తున్న ట్రావెల్ బస్సు ట్రాఫిక్ కోన్‌లను గుర్తించకుండా సడన్ బ్రేక్ కొట్టి ఢీకొంది. దాని వెనుక మరో రెండు బస్సులు రాగా మొత్తం మూడు బస్సులు ఒకదాన్ని మరొకటి ఢీకొన్నాయి. మధ్యలో ఉన్న బస్సు డ్రైవర్‌తో పాటు 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మధ్యలో ఇరుక్కున్న బస్సు ముందు, వెనుక భాగాలు నుజ్జయ్యాయి.



ప్రమాదంలో నుజ్జుయిన ప్రైవేటు ట్రావెల్ బస్సు, వెంకట రామచరణ్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మూడో బస్సుల్లోని ప్రయాణికులకు గాయాల య్యాయి. తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు పెదపట్నం బాపన్న, అదే జిల్లాలోని ద్రాక్షారా మలోని వనుం రామారావు, రావులపాలెంలోని లక్ష్మీపురంనకు చెందిన కొట్టింగ నాగరాజు, కొట్టింగ మీరమ్మలకు గాయాయ్యాయి. మరో బస్సులో అమలాపురంలోని నడిపూడి విత్తనాల నాగరాజు, హైదరాబాద్‌కు చెందిన కేసినకుర్తి చంటిబాబు, విత్తనాల పవన్‌కుమార్, పీసకాయల మోగవల్లిక, శ్రీపూర్ణ దీప్తి గాయపడ్డారు. క్షతగాత్రులను అంబు లెన్స్‌లో భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి, అనంతరం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. వారిలో భార్యాభర్తలు కొట్టింగ నాగరాజు, కొట్టింగ మీరమ్మలు తమ ఇళ్లకు వెళ్లిపోయారు.

అన్నకు బై చెబుదామని వచ్చి..

తణుకుకు చెందిన కోడూరి దుర్గాలోకేష్, వెంకట రామచరణ్ (17) అన్నదమ్ములు. వీరు అమ్మమ్మ ఊరైన పోలసానిపల్లి వచ్చారు. తండ్రి లేకపోవడంతో దుర్గాలోకేష్ చేపల ప్యాకింగ్ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వెం కట రామచరణ్ ఇంటర్ చదువుతున్నాడు. లోకేష్ గుంటూరు జిల్లా వినుకొండలోని చేపల ప్యాకింగ్‌కు రాత్రి బయలుదేరాడు. అన్నను భీమడోలు రైల్వేగేటు వద్ద డీసీఎం వాహనం ఎక్కించి రామచరణ్ బై చెబుతుండగా వెనుక నుంచి అశోక్ లేలాండ్ వ్యాన్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామచరణ్ అక్కడి క్కడే దుర్మరణం చెందాడు. తన కళ్లముందే తమ్ముడు మృతి చెందడంతో దుర్గాలోకేష్ కన్నీరు మున్నీరుగా విలపించాడు. తల్లి, కుటుం బ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ఏలూరులో ఘరానా మోసగాడు

- హైదరాబాద్, బెంగుళూరులో మోసాలు
- కోట్లలో డబ్బులు కాజేసిన వైనం

ఏలూరు టౌన్: ఏలూరు ప్రాంతానికి చెందిన ఒక ఘరానా మోసగాడు ఏకంగా బెంగుళూరు, హైదరా బాద్ నగరాలతో సహా ఏలూరు పరిసర ప్రాంతాల్లో అనేక మందిని మోసం చేసి భారీగా డబ్బులు కాజేశాడు. బంగారం బిస్కెట్లు, ఆన్‌లైన్ ఇన్‌వెస్ట్‌మెం ట్స్, విదేశాల్లో ఉద్యోగాలు, తన కంపెనీలో పెట్టుబ డులు పెడితే లాభాలు ఇస్తానని నమ్మించి కోట్ల నగదు కాజేశాడు. ఈ మోసగాడికి పోలీసులు ఎట్టకే లకు చెక్ పెట్టారు. పోలీసులు తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు నగర శివారు వట్లూరు ఇంద్రప్రస్థా కాలనీకి చెందిన సత్తెనపల్లి హరీష్ కుమార్ అలియాస్ రిషి, అలియాస్ రిషికుమార్ చాలా కాలంగా హైదరాబాద్‌లోని ప్రగతినగర్, మై హోమ్ అపార్ట్‌మెంట్స్‌లో ఉంటూ చార్టర్డ్ అకౌం టెంట్, సొంతగా ఆన్‌లైన్ ఇన్‌వెస్ట్‌మెంట్ కంపెనీ ఉందని చెబుతూ ఆన్‌లైన్‌లో పలువురితో చాటింగ్ చేస్తూ పరిచయం చేసుకున్నాడు. ట్రేడ్ బిజినెస్ లోనూ అపారమైన అనుభవం ఉందని పెట్టు బడులు పెడితే లాభాలు ఇస్తానని నమ్మించేవాడు. ఈ క్రమంలోనే ఏలూరు శనివారపుపేటకు చెందిన ఓ వ్యాపారి పీ. సాయికుమార్ ఇతనికి పరిచయం కాగా విదేశాల్లో ఉద్యోగాలు, గోల్డ్ బిస్కెట్ల వ్యాపారం ఆశ చూపాడు. అతని మాటలు నమ్మిన సాయికుమార్ ఆన్‌లైన్ ద్వారా రూ. 1 కోటి నగదు చెల్లించాడు. అనంతరం తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు ఫిర్యాదు చేయటంతో సైబరా బాద్ కమిషనరేట్ సైబర్ క్రైం పోలీసులు బుధ వారం హరీష్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తీగ లాగితే డొంక కదిలింది

తీగ లాగితే డొంక కదిలినట్లు హరీష్ చేసిన అనేక మోసాలు వెలుగు లోకి వచ్చాయి. గతం లో హరీష్ కుమార్ నల్లజర్లకు చెందిన ఒక ఆక్వా వ్యాపారిని ఆన్‌లైన్లో పరిచయం చేసుకుని గోల్డ్ బిస్కెట్లు, ట్రేడ్ మార్కెట్లో లాభాలు ఇస్తానని నమ్మించి అతని వద్ద విడతల వారీగా రూ. 50 లక్షలు కాజేశాడు. బాధితుడు ఒత్తిడి చేయటంతో ఏలూరు ఇంద్రప్రస్థా కాలనీలో ఉన్న తన ఇల్లు బాధితుడికి అమ్మి రిజిస్ట్రేషన్ కూడా చేశాడు. కానీ ఇల్లు అప్పచెప్పకుండా తన భార్య, తల్లి, మరదలను ఆ ఇంట్లోనే ఉంచుతూ ఫోర్జరీ సం తకాలతో పత్రాలు సృష్టించి ఇబ్బందులు పెట్టాడు. ఇక ఏలూరు శనివారపుపేటకు చెందిన మరో వ్యాపారి వద్ద రూ.2.50 కోట్లు కాజేశాడు. బెంగుళూ రులో శశాంక్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతనికి బంగారు బిస్కెట్లు ఇస్తానని నమ్మబలికి రూ.62 లక్షలు కాజేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బెంగుళూరు సైబర్ క్రైం పోలీసులు ఇటీవలే హరీష్ కుమార్‌ని అరెస్ట్ చేసి అక్కడ సెంట్రల్ జైల్లో ఉంచారు. అనంతరం హైద రాబాద్‌లో ఈ మోసగాడి చేతిలో రూ.1 కోటి 85 లక్ష లకు మోసపోయిన రెనిల్ కుమార్ అనే బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బషీరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అతన్ని ఈనెల 4న పీటీ వారెంట్‌పై అరెస్ట్ చేసి చంచల్‌గూడా జైలుకు తర లించారు. హరీష్ కుమార్‌పై తాజాగా సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేయటంతో అరెస్ట్‌కు రంగం సిద్ధం చేశారు. ఏలూరులోనే మరి కొంతమంది బాధితులు మేమూ మోసపోయామం టూ పోలీసులను ఆశ్రయిస్తున్నారని తెలుస్తోంది.


హరీష్ కుమార్ (ఫైల్)

పొట్టకూటి కోసం వెళ్లి.. ప్రాణాలు వదిలి

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ఉండి : పొట్టకూటి కోసం వెళ్లిన వ్యక్తికి విద్యుత్ షాక్ తగలడంతో మృతి చెందాడు. ఈ ఘటన ఉండి మం డలం వెలివర్రులో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం బొజ్జా రవి(23), నాగరాజు అనే ఇద్దరు బోదెల్లో, కాలువల్లో చేపలు పట్టి కుటుంబాలను పోషించుకుంటున్నారు. బుధవారం వెలివర్రులోని ఆక్వా చెరువుల వద్ద ఉన్న బోదెలో చేపలు పట్టేం దుకు వెళ్లారు. రవి తన వద్ద ఉన్న వలతో చేపలను పట్టేందుకు బోదెలోకి దిగగా విద్యుత్ పోల్ నుంచి కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగ కాలికి చుట్టుకుని విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వారు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు. అయితే అప్పటికే రవి మృతి చెందాడు. ఎస్సై ఎండీ నసీ రుల్లా ఆధ్వర్యంలో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మృతుడు రవికి ఏడాది క్రితం భీమవరం లంకపేటకు చెందిన మావుళ్ళుతో వివాహమైంది. వారికి నెల రోజుల క్రితం మగబిడ్డ పుట్టాడు. తమకు దిక్కెవ్వరూ రవి భార్య, బంధు వులు కన్నీరుమున్నీరుగా విలపించారు.


ఘటనా స్థలంలో రవి మృతదేహం

రెండో మత్స్యకార సంఘం వద్దు

టి.నరసాపురం: బొర్రంపాలెంలో రెండో మత్స్యకార సంఘాన్ని ఏర్పాటు చేయవద్దు అంటూ అమలులో ఉన్న మత్స్యకార సహకార సంఘ నాయకులు బత్తుల రమేష్, గుండె చిన్న చిట్టయ్య పలువురు సభ్యులు బుధవారం ఉన్నతాధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్, నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా బొర్రంపాలెంలో ఒకే మత్స్యకార సంఘం ఉంద న్నారు. ఆ సంఘంలో 300 మంది సభ్యులు ఉండి కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలవ జలాశయంలో బొ ర్రంపాలెం రేవులో చేపల వేటకు వెళ్లి జీవనోపాధి సాగిస్తున్నామన్నారు. కొందరు స్వార్థ ప్రయోజ నాల కోసం మరో మత్స్యకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒక మత్స్యకార సంఘం అమలులో ఉండగా మరో సం ఘం ఏర్పాటు చట్ట ప్రకారం తప్పని వివరించారు. కొత్త సంఘం ఏర్పాటును వ్యతిరేకిస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, మత్స్య శాఖ జేడీ, పంచాయతీరాజ్ కమిషనర్లకు ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులను సమర్పిం చామని వివరించారు.


ఏలూరులో మత్స్యశాఖ జేడీకి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రకృతి సాగుపై లెక్కలు చెప్పండి

- వ్యవసాయాధికారులను ప్రశ్నించిన రాష్ట్ర అడిషినల్ సీఎస్
- డ్రోన్లు సైతం పనిచేయకపోవడంపై అసహనం


ఎన్నార్పీ అగ్రహారంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర అడిషినల్ సీఎస్ అజయ్‌జైన్

ఉండి : లెక్కాపత్రాలు లేకుండా ప్రకృతి సాగు ఎక్కు వగా చేస్తున్నారని చెబితే నమ్మేదెలా అంటూ రాష్ట్ర అడిషినల్ సీఎస్ అజయ్‌జైన్ రైతుల ఎదుటే వ్యవసా యాధికారులను ప్రశ్నించారు. బుధవారం మండల పర్యటనలో భాగంగా జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలసి ముందుగా మహదేవపట్నం గ్రామంలో పర్య టించిన ఆయన సచివాలయం, అంగన్‌వాడీ తదితర ప్రదేశాలను పరిశీలించి స్థానికులతోను, అధికా రులతో సమావేశమై మాట్లాడారు. అనంతరం ఎన్నార్పీ అగ్రహారంలో ప్రకృతి సాగు నిర్వహిస్తున్న ఓ రైతు క్షేత్రాన్ని పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం పై చేపట్టిన కార్యక్రమాలపై ప్రదర్శించిన బ్యానర్ లను పరిశీలించా అధికారులను లెక్కలు అడిగారు. దానికి వారి నుంచి కొంత ఆలస్యంగా జవాబు వచ్చినా చివరకు 563 ఎకరాలు అంటూ సిబ్బందిలో ఒకరు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు, లెక్కలు లేకుండా ఎలా నమ్మేది అంటూ వారిని ఆయన ప్రశ్నించారు. దీంతో వ్యవసాయాధికారులు నీళ్లు నమిలారు. అనంతరం బ్యానర్లలో ప్రదర్శిస్తున్న డ్రోన్‌ల గురించి ఆరా తీశారు. ప్రస్తుతం మీ వద్ద ఎన్ని డ్రోన్‌లు ఉన్నాయని ఆరా తీయగా రెండు ఉన్నాయ ని.. అవి పనిచేయడం లేదని సమాధానమివ్వడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. డ్రోన్ పైలట్ సరిగా ఆపరేట్ చేయకపోవడంతో అది కాస్త చెట్టుకు ఢీకొని పాడైందని సమాధానమివ్వడంతో ఎందుకు బాగు చేయించలేదంటూ ఆరా తీశారు. అనంతరం నిర్వహించిన ఓ చిరుధాన్యాల స్టాల్‌ను కూడా ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం లాభ సాటి అయితే ఎందుకు ఎక్కువమంది రైతులు సాగు చేయడం లేదంటూ ప్రశ్నించారు. మార్కెట్‌లో ఆర్గా నిక్ పేరు చెప్పి సాధారణ పంటలు కూడా అమ్మే స్తున్న కారణంగా వినియోగదారులు నమ్మలేకపోతు న్నారని ఆయన అన్నారు.

గత ప్రభుత్వమే నయం

కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహ రిస్తున్న ఓ రైతు ఈ ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన వెంటనే రైతు ఖాతాలో సొమ్ము పడిపోతుందంటూ నమ్మబలికాడు. అయితే దానికి రైతు కవురు కోటే శ్వరరావు ఆధ్వర్యంలో పలువురు రైతులు ఎదురు దాడికి దిగారు. గత ప్రభుత్వంలోనే వెంటనే సొమ్ములు వచ్చేవని ఎవరో కొందరికి మాత్రమే ఆలస్యం అయ్యాయని ఏ ప్రభుత్వంలో అయినా అలాగే జరుగుతుందని రైతులు అడిషినల్ సీఎస్‌కు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం అమ్మకం చేసి చాలా రోజులైనా ఇంతవరకు తమకు సొమ్ములు ఖాతాల్లో పడలేదని కోటేశ్వరరావు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఏడీఏ శ్రీనివాస్, తహసీల్దార్ నాగార్జున తదిత రులు పాల్గొన్నారు.

26న రజక జన జిల్లా మహాసభ

ఏలూరు (టూటౌన్): రజక జన ఉమ్మడి పశ్చిమగో దావరి జిల్లా మహాసభ ఈ నెల 26న ఏలూరులోని జన్మభూమి పార్కుకు ఎదురుగా ఉన్న రజక సంఘ భవనంలో నిర్వహించనున్నట్టు జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య తెలిపారు. స్థానిక సంఘ భవనంలో రజక సంఘం ముఖ్య నాయకులు సమా వేశం బుధవారం నిర్వహించారు. కట్లయ్య మాట్లా డుతూ రజకులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక గ్రామాల్లో చెరువులు కేటాయించకపోగా, వృత్తిపర మైన ఇబ్బందులు కలుగజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటాయించిన చెరువులకు జీఓలకు వ్యతిరేకంగా ఎక్కువ లీజులు వేయడం, గ్రామాల్లో రజకులకిచ్చిన చెరువును రాజకీయంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని ఏలూరు, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల పరిధిలోని రజకలు వృత్తి పరంగా, సామాజిక పరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటి పైనా మూడు జిల్లాల ఉన్నతాధికారులను కలిసి ఇప్పటికే వినతి పత్రాలు ఇచ్చామని వివరించారు. సంఘం మహాసభలో రజకులు సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యా చరణ రూపొందిస్తామని వివరించారు.

ఉత్తమ ప్రదర్శనగా 'నా శత్రువు'

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): అంబికా సంస్థలు, హిందూ యువజన సంఘం, హేలాపురి కళా పరిషత్ సం యుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటిక పోటీలు మంగళవారం రాత్రితో ముగిశాయి. విజేతల వివరాలను నిర్వాహకులు బుధవారం పత్రి కలకు విడుదల చేశారు. ఉత్తమ ప్రదర్శనగా నా శత్రువు, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా అమ్మ చెక్కిన బొమ్మ, తృతీయ ఉత్తమ ప్రదర్శనగా జనరల్ బోగీలు నాటికలు ఎంపికయ్యాయి. ఉత్తమ జ్యూరీ ప్రదర్శన 1గా ద్వారబంధాల చంద్రయ్య నాయుడు, ఉత్తమ జ్యూరీ ప్రదర్శన 2గా విడాకులు కావాలి నాటికలు ఎంపికయ్యాయి. ఉత్తమ దర్శకుడిగా వడ్డాది సత్యనారాయణ, ఉత్తమ రచనగా అమ్మచె క్కిన బొమ్మ ఎంపికయ్యాయి. ఉత్తమ నటుడిగా శ్రీగణేష్, ద్వితీయ ఉత్తమ నటుడిగా ఆర్‌వీఎల్ నర సింహారావు, ఉత్తమ నటిగా సునయన, ద్వితీయ ఉత్తమ నటిగా ప్రభావతి, ఉత్తమ సహాయ నటిగా జి.వసంత యామిని ఎంపికయ్యారు. వీరితో పాటు 13 విభాగాల్లో బహుతులకు ఆయా కళాకారులను ఎంపిక చేశారు. బహుమతి ప్రదానోత్సవ సభలో అంబికా సంస్థల చైర్మన్ అంబికా కృష్ణ, అంబికా ప్రసాద్, అంబికా రాజా, వైఎంహెచ్‌ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ అమ్మకాల పెంపునకు కృషి

బుట్టాయగూడెం: గిరిజన ఉత్పత్తుల అమ్మకాలను పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీసీసీ డీఎం జి.పార్వతీశం తెలిపారు. బుట్టాయ గూడెం మండలం కేఆర్‌పురం జీసీసీ కార్యాల యాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మళ్లీ చౌకడిపోల వ్యవస్థను తీసుకొస్తున్న నేపథ్యంలో గిరిజన సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న డిపోల సేల్స్‌మెన్స్‌తో సమా వేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉన్న డిపోల్లో అన్ని రకాల జీసీసీ ఉత్పత్తులను అందుబా టులో ఉంచి ప్రజలకు అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బుట్టాయగూడెంలో జీసీసీ ద్వారా ఏర్పాటు చేసిన కారం ప్యాకింగ్ యూనిట్‌లో నాణ్య మైన కారం ప్యాకెట్లలను తయారుచేసి అన్ని ప్రాం తాలకూ విక్రయించే ఏర్పాట్లు చేస్తున్నామని వివ రించారు. రాబోయే రోజుల్లో మిరపకాయలు నిల్వ చేసుకునేందుకు గోడౌన్‌ను కూడా ఏర్పాటు చేస్తామ న్నారు. అమ్మకాల్లో బుట్టాయగూడెం జీసీసీకి సం బంధించి గత ఏడాది లక్ష్యం రూ.27 కోట్లు పెట్టు కోగా దీనిలో రూ.25.50 కోట్లు టార్గెట్‌ను పూర్తి చేశామని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ద్వారకాతిరుమల: స్థానిక లింగయ్య చెరువు వద్ద పడిపోయిన గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్సై టి.సుధీర్ తెలిపిన వివరాలు ప్రకారం. లిం గయ్య చెరువు వద్ద సుమారు 50 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి మంగళవారం ఉదయం పడిపో యాడు. వెంటనే దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది ఆ వ్యక్తిని స్థానిక పీహెచ్ సీకి, అక్కడి నుంచి ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు సెల్ నెంబర్ 94407 96653కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

చికిత్స పొందుతూ జట్టు కూలీ మృతి


గొర్లి శ్రీను (ఫైల్)

భీమడోలు: గుండుగొలను శివారు బీసీ కాలనీ వద్ద తవుడు లారీ బోల్తా ఘటనలో జట్టు కూలీ గొర్లి శ్రీనివాసరావు(52) బుధవారం మృతి చెందాడు. ఈనెల 20వ తేదీ సాయంత్రం రత్నాపురంలోని ఆక్వా చెరువుల వద్దకు తవుడు బస్తాలను దిగుమతి చేసేందుకు ఏడుగురు జట్టు కూలీలు లారీ ఎక్కారు. గుండుగొలను నుంచి రత్నాపురం వెళ్తుండగా మార్గ మధ్యమైన గుండుగొలను బీసీ కాలనీ వద్ద లారీ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కూలీలకు గాయాలయ్యాయి. వారిలో తీవ్ర గాయాలైన గొర్లి శ్రీను ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భీమడోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ల రికవరీ



రైలు ప్రయాణికులకు సెల్‌ఫోన్లు అప్పగించిన రైల్వే పోలీసులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): రైలు ప్రయాణికులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా రైల్వే పోలీసులు దొంగల వద్ద నుంచి రికవరీ చేశారు. వీటి విలువ రూ.1,50,000గా నిర్ధారించారు. ఫోన్‌లు పోగొట్టు కున్న ప్రయాణికులను బుధవారం పట్టణంలోని రైల్వే పోలీస్ స్టేషన్‌కి పిలి పించి సెల్‌ఫోన్లను అందజేశారు. కార్యక్రమంలో రైల్వే పోలీస్ సబ్ ఇన్‌స్పె క్టర్ ఈ.అప్పారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనవడి దాడి.. అమ్మమ్మ మృతి

భీమవరం: మనవడు కొట్టడంతో అమ్మమ్మ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఇది. భీమవరం టూటౌన్ సీఐ జి.కాళీచరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్రి మాణిక్యం (79) అనే వృద్ధురాలు రాయలం ప్రాంతానికి చెందిన భూదేవి తోటలో తన కుమార్తె ఇంట్లో ఉంటుంది. కాగా ఆమె కుమార్తెకు ఇద్దరు కొడు కులు ఉన్నారు. వారిలో పెద్ద మనవడికి నాలుగేళ్ల కుమార్తె ఉంది. ఆ చిన్నారి ఇంటి ఆవరణలోని పూల మొక్కలు లాగేస్తుండగా మృతురాలు ఆగ్రహం వ్యక్తం చేసి తిట్టింది. అమ్మమ్మ తీరుపై ఆమె రెండో మనవడు తోట మధు ప్రశ్నించగా ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. ఆవేశానికి గురైన మధు కొట్టడంతో అమ్మమ్మ మాణిక్యం కింద పడి మృతి చెందింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

దెందులూరు: విద్యుత్ షాక్‌తో ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఎలా ఉన్నాయి. బుధవారం ఏలూరు రూరల్ మండలం లింగారావు గూడెం చెరువు వద్ద పనికి వచ్చిన పెరుమాళ్ళ తాతారావు (50) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ ప్రమాదంలో చెరువు యజమాని మార్త శివకు మార్ కూడా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.


తాతారావు మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

క్లుప్తంగా

అమ్మవారి హుండీ ఆదాయం రూ.5.86 లక్షలు



హుండీ లెక్కిస్తున్న భక్తులు, సిబ్బంది

తణుకు అర్బన్: మండలంలోని దువ్వ శ్రీదానేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న హుండీలను తెరిచి లెక్కించగా 57 రోజులకు గాను రూ.586515 ఆదాయం వచ్చినట్లుగా ఆలయ ఈవో యాళ్ల శ్రీధర్ తెలిపారు.

గూడెంలో 19.8 మిల్లీ మీటర్ల వర్షపాతం

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం పట్టణ, రూరల్ మండలంలో గడిచిన 24 గంటల్లో 19.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ బుధవారం తెలిపారు. కాగా పెంటపాడు మండలంలో 3.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పుస్తక పఠనం వలన విజ్ఞానం పెరుగుతుందని పలువురు రిసోర్స్ పర్సన్లు పేర్కొన్నారు. పట్టణంలోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి శిక్షణా శిబిరం బాల బాలికలచే నిర్వహించారు. రిసోర్స్ పర్సన్లుగా హాజరైన ప్రత్తి వీరాస్వామి, ఎ.జనార్ధనరావు కథలు, పుస్తక పఠనం, వంటి తదితర అంశాలను వెల్లడించారు. కోపెల్ల శ్రీనివాస్‌రావు ఆధ్యాత్మిక అంశాలను అవగాహన చేశారు. జి.బాపయ్య శర్మచే 3 అంచెల గ్రామీణ స్వయం పరిపాలన, ఎన్నికలు, నాయకులు, పరిపాలన, తదితర అంశాలను ప్రస్తావించారు. గంథాలయ అధికారి వి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం



క్రీడలపై అవగాహన కల్పిస్తున్న రిసోర్సు పర్సన్లు

అత్తిలి: శరీర దారుఢ్యాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహదం చేస్తాయని రిసోర్సు పర్సన్ కె.కోమలి అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా అత్తిలి శాఖా గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులచే ఖోఖో, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్ ఆటలు ఆడించారు. విద్యార్థులు అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాన్ని, చదివే అలవాటును రిటైర్డు గ్రంథాలయాధికారి గంధం శేషవేంద్రరావు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి.కృష్టారావు, ఆర్.దానకృష్ణ, పి.వెంకటేశ్వరరావు, యశస్విని, సాహితి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను దెబ్బతీయొద్దు



మాట్లాడుతున్న కార్మిక సంఘ నేతలు

తాడేపల్లిగూడెం రూరల్: ఎల్.అగ్రహారం, కొండ్రుప్రోలు గ్రామాలను తాడేపల్లిగూడెం పట్టణంలో కలిపి తమ ఉపాధిని దెబ్బ తీయొద్దని ఉపాధి హామీ పథకం శ్రామికులు కోరారు. బుధవారం మండలంలోని ఎల్.అగ్రహారం, కొండ్రుప్రోలు గ్రామాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు సందర్శించారు. కండెల్లి సోమరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని కోరారు. పి.సీత, దంగేటి ఈశ్వరి, మరియమ్మ, దంగేటి సత్యనారాయణ, నూనె పెద్దిరాజు, బసివిరెడ్డి వెంకట సత్యనారాయణ, దయ్యం శ్రీను, పోలిశెట్టి నాగేశ్వరరావు, శీలంశెట్టి సూర్యారావు, బసివిరెడ్డి అమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

భీమవరం: ఒకటో పట్టణంలోని నర్సయ్య అగ్రహారానికి చెందిన కె.దుర్గారావు (22) ఆచూకీ ఈ నెల 4 నుంచి తెలియరాలేదని అతడి సోదరుడు నాగరాజు బుధవారం ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. వేరే వ్యక్తితో గొడవల కారణంగా ఎటో వెళ్లిపోయినట్లు భావిస్తున్నామని ఫిర్యాదులో పేర్కొనగా ఎస్సై కృష్ణాజీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

తణుకు అర్బన్: మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జి దిర్శిపో రామకృష్ణ పూల మాలలు వేశారు. కార్యక్రమంలో మలిపూడి లక్ష్మి అన్నెపుశ్రీను, దిర్శిపో శాంతారావు, నక్క లోవరాజు పాల్గొన్నారు.

కుళాయిల్లో బోరు నీరు సరఫరా

- చప్పగా, వగరగా తాగునీరు
- తాగలేకపోతున్నామని వాపోతున్న ప్రజలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): వేసవిలో పట్టణంలో కుళాయిల ద్వారా అందిస్తున్న తాగునీరు చప్పగాను, వగరుగాను ఉంటున్నాయని, బోరు నీరు ఇస్తున్నారని, గతంలో ఎప్పుడు ఇటువంటి నీటిని తాము తాగలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి పంపుల చెరువుగా పిలవబడే ఎస్ఎస్ ట్యాంక్ ఉంది. సమీపంలోని కాలువ నుంచి ఎస్ఎస్ ట్యాంక్‌కు నీరు తోడతారు. సంవత్సరం పొడవునా ఆ నీటిని శుద్ధి చేసి అందిస్తారు. నీరు రుచిగా ఉంటుంది. వేసవిలో మే నెలలో కాలువను కట్టేస్తారు. ఈ సమయంలోనే ప్రజలు నీటికి ఇబ్బందులు పడతారు. ఎస్ఎస్ ట్యాంక్ నీరు 20 రోజులకు మించిరాదు. జనాభా పెరిగిన నేపథ్యంలో కాలువ కట్టేసిన సమయంలో ప్రజలకు రెండు పూటల నీరు ఇచ్చే పరిస్థితి లేదు. మరో ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణ దశలో ఉంది. ఇది పూర్తయితే గాని సమస్య పరిష్కారం కాదు. ఈ లోపులో కాలువకు క్రాస్ బండ్ వేసి ఆ నీటిని పంపులు చెరువులోకి తోడతారు.

నీటి రుచి మారింది

వేసవిలో ఏప్రిల్ 27వ తేదీ రాత్రి పట్టణం మధ్యలో నుంచి వెళుతున్న కాలువను కట్టివేశారు. మర్నాడు కాలువకు క్రాస్‌బండ్ వేశారు. ఈ నీటిని పంపుల చెరువుకు చాలా రోజుల పాటు తోడారు. అనంతరం కాలువ నీరు పసర్లు ఎక్కాయి. ఆ నీటిని కొన్ని రోజులు తోడారు. ఎస్ఎస్ ట్యాంక్ ప్రస్తుత నీటి మట్టం సుమారు 16 అడుగులు ఉంది. సంవత్సరం పొడవునా కాలువ నుంచి తీసుకొచ్చిన నీరు ఎప్పటికప్పుడు పంపిణీ చేయడంతో చెరువులోకి కొత్త నీరు వచ్చేది. అయితే వేసవి కావడంతో చెరువులో నిల్వ ఉన్న నీటిని పంపిణీ చేయడంతో నీటి రుచి మారింది. కొందరు చప్పగా ఉందని, వగరుగాను ఉందని, కొందరు బోరు నీరు ఇస్తున్నారని, ఇటువంటి పరిస్థితులు తాము చూడలేదని కొందరు చెబుతున్నారు. చుట్టు పక్కల గ్రామల నుంచి పట్టణం వచ్చి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కుళాయి నుంచి నీరు పట్టుకెళతారు. వారు సైతం తాగునీరు బాగోలేదని, చప్పగా, వగరుగా ఉందని చెబుతున్నారు.



పంపుల చెరువులో కాలువ నుంచి వచ్చిన నీరు



ట్రాక్టర్ ట్యాంకర్ల నీటిని పట్టుకుంటున్న స్థానిక మహిళలు



కుళాయి నీరు పట్టుకుంటున్న చుట్టుపక్కల గ్రామ ప్రజలు

15 రోజులు శివారు ప్రాంతాలకు బోర్ వాటర్

కాలువ కట్టేసిన మొదలు నీటి ఎద్దడిని తట్టుకునేందకు 15 రోజుల పైబడి కొండాలమ్మ గుడి వద్ద ఉన్న బోరు వాటర్‌ను ట్రాక్టర్ ట్యాంకర్లు ద్వారా తాగు నీరు అందని ప్రాంతాల ప్రజలకు, శివారు ప్రాంతాల ప్రజలకు అందించారు. ఆ నీరు బాగోకపోవడంతో ప్రజలు వాకడం నీరుగా ఉపయోగించారు. నీటిని అసలు తాగలేకపోయామని, ఏ వ్యాధులు సంభవిస్తాయోనని ఆందోళన వ్యక్తం చేశారు.

మంచినీటినే సరఫరా చేస్తున్నాం

ఈ వేసవి మే నెలలో ప్రజలకు కుళాయిల ద్వారా పంపుల చెరువు నుంచి వచ్చిన నీటినే తాగు నీరుగా ఇచ్చాం. అదే వాటర్ మేమూ తాగుతున్నాం. మున్సిపాలిటీ సురక్షితమైన నీటిని అందిస్తుంది. అదే విధంగా వేసవి ఎద్దడిని తట్టుకునేందుకు ఊరి శివారు ప్రాంతాల్లోనూ, కుళాయిలు రాని ప్రాంతాల్లో 15 రోజుల పాటు కొండాలమ్మ గుడి వద్ద సెలెక్ట్ చేసిన మంచి బోరు నుంచి వాటర్ ఇచ్చాం. ప్రస్తుతం బోరు వాటర్ ఆపివేశాం. జూన్ 1, 2, 3 తేదీల్లో కాలువ వస్తుంది. పరిస్థితి చక్కబడుతుంది.

– వెంకట రమణ, మున్సిపల్ ఇంజనీరు

చెత్త తొలగింపు



చెత్తను తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

సాక్షి స్పందన

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక పాతూరు 12వ వార్డులో ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న ప్రాంతంలో ఎన్నో నెలలు క్రితం వేసిన చెత్తాచెదారాలను, సమీప ప్రాంతాల వ్యర్థాలను బుధవారం మధ్యాహ్నం పారిశుద్ధ్య సిబ్బంది చిన్న జేసీబీ సాయంతో ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి తొలగించారు. ఈ ప్రాంతంలో ఎంతో కాలంగా చెత్తాచెదారాలు ఉన్నాయని, దుర్వాసన వెదజల్లుతున్నాయని, వర్షం కారణంగా ఆయా ప్రాంతాలు అపరిశుభ్ర వాతావరణాన్ని తలపిస్తున్నాయని ఎక్కడి చెత్త అక్కడే అనే శీర్షికతో ఈ నెల 20వ తేదీన సాక్షిలో కథనం వచ్చింది. దీనిపై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీమన్నారాయణ స్పందించారు. చెత్తను తొలగించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మిగిలిన వ్యర్థా లు, ఇంకా ఇతర ప్రాంతాల్లో ఉన్న చెత్తను ఒకటి, రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో తొలగిస్తామని ఆయన వివరించారు. సాక్షి కథనానికి స్పందించిన అధికారులకు, సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

మూగ జీవాలకు సేవ అభినందనీయం



వెటర్నరీ ఆసుపత్రి వద్ద షెడ్డు నిర్మాణం



వెటర్నరీ ఆసుపత్రి వద్ద జంతువులకు సేవలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రభుత్వ పశు వైద్యశాలలోని సౌకర్యాలను సక్రమంగా వాడుకోని వైద్యులు ఉన్న ఈ కాలంలో సొంత ఖర్చులతో మూగ జీవాలకు మెరుగైన సేవలు ఏర్పాటు చేయడంపై డాక్టర్ అనీల్‌కుమార్‌ను పలువురు అభినందిస్తున్నారు. వివరాలలోకి వెళితే.. పట్టణంలో పాతూరు 12వ వార్డు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ డి.అనిల్‌కుమార్ వైద్యశాలలో ఉద్యోగ బాధ్యతలతో పాటు మూగ జీవాలకు సేవలు అందిస్తనే ఆయన విభిన్నంగా ఆలోచించారు. దాతగా సొంత నిధులు రూ 2,00,000లతో ఆసుపత్రి ఆవరణలో పెంపుడు జంతువుల కోసం 920 చదరపు అడుగుల విస్తీర్ణంలో రేకుల షెడ్డు నిర్మించారు. అన్ని రకాల పెంపుడు జంతువులకు కుక్కలు, పిల్లులు, ఇతర పెంపుడు జంతువుల కోసం తక్షణం వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఆవరణలో వాటికి అవసరమైన బెడ్స్ నిమిత్తం రాళ్ల శ్లాబ్‌లు తయారు చేయించారు. ఆసుపత్రి ఆవరణ 2 అడుగుల లోతు ఉండటంతో గ్రావల్, చిప్స్‌తో మెరక చేయించారు. అంతేగాక వైద్యశాల రిపేర్లు నిమిత్తం తన సొంత ఖర్చులు రూ.40 వేలు ఖర్చు చేసి మరమ్మతులు నిర్వహించారు. పశువులు కట్టేందుకు పాడైన బోన్‌ను మరో దాత కూచి సాయి ప్రసాద్ శర్మ ఇచ్చిన రూ.10 వేలతో బోన్‌ను అభివృద్ధి చేయించారు. మరన్ని మెరుగులు దిద్దుతున్న, ఇలా సేవలు అందిస్తున్న అనీల్‌కుమార్‌ను జంతు ప్రేమికులు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా: మనోజ్‌బాబు



స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జాన్‌వెస్లీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న మనోజ్‌బాబు

తణుకు అర్బన్: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తణుకుకు చెందిన పాస్టర్ ఒ.మనోజ్‌బాబును స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతను సక్రమంగా పూర్తి చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మనోజ్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రిలో స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కె.బ్లెస్సింగ్‌రాజ్, కె.డేవిడ్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు దొడ్డి కిరణ్, గణేష్, జగదీష్ పాల్గొన్నారు.

కాళేశ్వరం పుష్కర యాత్రకు స్పెషల్ బస్సు



పుష్కరయాత్రకు తరలి వెళుతున్న స్పెషల్ బస్సు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పవిత్ర సరస్వతీ నది పుష్కరాలు కాళేశ్వరంలో వైభవంగా ప్రారంభం కాగా తాడేపల్లిగూడెం డిపో నుంచి 2+2 పుష్ బ్యాక్ సరికొత్త సీట్లతో సూపర్ లగ్జరీ బస్సు బుధవారం రాత్రి బయలుదేరింది. డిపో మేనేజర్ ఏలూరి సత్యనారాయణమూర్తి యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 22వ తేదీన వరంగల్ భద్రకాళీమాత సందర్శన తదుపరి వేములవాడ శ్రీరాజరాజేశ్వరీ అమ్మవారి దర్శనం, కొండగట్టు ఆంజనేయ స్వామి సందర్శనం, అనంతరం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ దర్శనం, అనంతరం 23వ తేదీన కాళేశ్వరం చేరి మహాకాళేశ్వరుని దర్శనం, పవిత్ర పుష్కర స్నానం తదుపరి రామప్ప దేవాలయం దర్శనం చేయిస్తామని తెలిపారు. తిరిగి బస్సు ఈ నెల 24వ తేదీ శనివారం తెల్లవారు జామున తాడేపల్లిగూడెం చేరుతుందని వెల్లడించారు. టికెట్ చార్జీ ఒకొక్కరికీ రూ.2100 మాత్రమేనని తెలిపారు. అదే విధంగా తిరిగి ఈ నెల 23వ తేదీ శుక్రవారం రాత్రి పట్టణం నుంచి యాత్ర బస్సు బయలు దేరుతుందని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

అస్తవ్యస్తంగా పైపులైన్ పనులు

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ కరువు



తవ్విన పైపులైన్‌లో చేరిన నీరు

ఇరగవరం: మండలంలోని పైపు లైన్ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయి. ఇరగవరం నుంచి యర్రాయిచెరువు వెళ్లే మంచినీటి పైపులైన్ పనులు ఇటీవల చేపట్టారు. పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వార్షిక మరమ్మతుల్లో భాగంగా 2024–25 సంవత్సరానికి గాను సుమారు రూ.34 లక్షల నిధులు మంజురు కాగా అందులో సుమారు రూ.4 లక్షలతో ఈ పైపులైన్ పనులు చేస్తున్నారు. అయితే ఇవి సవ్యంగా జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులు జరుగుతున్న చోట ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీంతో గోతులు తవ్వుతుండగానే నీరు చేరుతుంది. తవ్వన గోతుల్లో ఇసుక లేదా క్వారీ డస్ట్ వేయాలి. అది ఎక్కడా కనిపించ లేదు. అలానే పైపులు పెట్టేస్తారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బదిలీపై గత నవంబర్‌లో అత్తిలి వెళ్లారు. అప్పటి నుంచి ఇరగవరంలో ఏఈ లేరు. దీంతో అధికారులు తణుకులో డీఈ ఆఫీసులో సైట్ ఇంజనీర్‌గా చేస్తున్న పవన్‌ను ఎఫ్ఏసీగా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఇన్‌చార్జిగా అక్కడ సైట్ ఇంజనీర్‌గా ఆయన విధులు నిర్వహిసున్నారు. ఆయను వివరణ కోరగా ఇప్పటి వరకు పని దగ్గరే ఉన్నానని ఇప్పుడే తణుకు వచ్చానని పొంతన లేని సమాధానం చెబుతున్నారు. నాసిరకంగా జరుగుతున్న పనులుకు ఎవరు బాధ్యత వహిస్తారనేది తెలియడం లేదు. ఇలా కాంట్రాక్టర్లుకు లబ్ధి చేకూరే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. 21 గ్రామాలు ఉన్న ఇరగవరం మండలంలో ఎప్పుడ ఎదో ఒక పని జరుగుతూనే ఉంటుంది. అటువంటి మండలంలో రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో సమస్యలు తలెత్తుతాయని అధికారిని నియమించి పనులు సరిగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కీటక జనిత వ్యాధులను అరికడదాం



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తాడేపల్లిగూడెం (టీఓసీ): సమష్టి కృషితో కీటక జనిత ప్రదేశాలను నిలువరించి దోమల వ్యాప్తిని అరికడదామని సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని బుధవారం బేబి సెంటర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16 వార్డుల్లో వెక్టార్ కంట్రోల్ హైజీన్, ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాలు, క్షేత్ర స్థాయి పరిశీలనలు, ర్యాలీలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, కరపత్రాలను పంచారు. లక్ష్మణరావు మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, మెదడు వాపు, డెంగీ, చికున్ గునియా, బోదకాలు వంటి వ్యాధులను నివారించేందుకు తప్పక దోమ తెరలను వాడాలన్నారు. పరిసరాలు పొడిగా ఉంటే దోమ పుట్టదని, తడి ప్రదేశాలను నిలువరించాలని పలు సూచనలు చేశారు. ప్రజలు ఆరోగ్య నియమాలను పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు కనకదుర్గ, ఆశాలు లక్ష్మి, దుర్గ పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



అత్తిలిలో హనుమాన్ శోభాయాత్రలో కోలాట నృత్యంలో బాలికలు

అత్తిలి: మన హిందూ సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణ బాధ్యత ప్రతి హైందవుడిపై ఉందని శ్రీకోటిలింగ మహాశైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీశివ స్వామిజీ అన్నారు. అత్తిలిలో బుధవారం సాయంత్రం శ్రీహనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో శ్రీహనుమాన్ శోభాయాత్ర భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎస్వీఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సభకు పీఠాధిపతి శివ స్వామిజీ ముఖ్య అతిధిగా హాజరై ఆధ్యాత్మిక ఉపన్యాసం ఇచ్చారు. హనుమంతుడి నుంచి మనం నేర్చుకోవాల్సిన విషయాలను విపులంగా వివరించారు. హిందూ మతాన్ని పరిరక్షించుకోవాలని తెలపారు. ప్రధాన వక్త, ఆర్ఎస్ఎస్ సభ్యులు యుగంధర్‌జీ హిందూ మత ఔన్నత్యాన్ని, హనుమంతుని ధీరత్వం, భారతదేశం గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా సభా వేదికపై నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం శివ స్వామిజీ ఆధ్వర్యంలో అత్తిలి పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న శ్రీకోటిలింగ మహాశైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామిజీ



హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన

హనుమద్ జయంతికి ఏర్పాట్లు పూర్తి

పెంటపాడు: మండలంలో పలు గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి కోసం ఏర్పాట్లు పూర్తి చేసారు. ప్రసిద్ధిచెందిన బైరాగిమఠం గోపాలస్వామి, ఆంజనేయస్వామి వార్ల ఆలయం, అలంపురం పరిమెళ్ల, ఆకుతీగపాడు, మీనవిల్లూరు అభయాంజనేయస్వామివారి ఆలయం వద్ద ఉత్సవాలకు సంబంధించి చలువ పందిళ్లు వేశారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పెంటపాడు సంగం మేడ వద్ద ఉన్న గౌరీదేవి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం భారీ అన్నసమారాధన నిర్వహిస్తారని, భక్తులు పాల్గొనాలని తెలిపారు.

రంగు మారిన నీరు సరఫరా

భీమవరం (ప్రకాశం చౌక్): మున్సిపాలిటీ సప్‌లై చేస్తున్న మంచినీరు రంగు మారి ఉంటుందని తాగడానికి ఉపయోగపడట్లేదని పలు వార్డుల ప్రజలు వాపోతున్నారు. హెడ్ వాటర్ వర్క్స్ నుంచి భీమవరం పట్టణంలో ట్యాంకులను నీటిలో నింపి మంచినీరు అందని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ఈ నీళ్లు పసుపు రంగులో ఉంటున్నాయని దుర్వాసనలు వస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. రంగు మారిన నీళ్ల సరఫరా చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆ నీరు తాగితే రోగాల పాలవుతామని ఆందోళన చెందుతున్నారు. తాజాగా భీమవరం నాలుగో వార్డు క్యాబిన్ రోడ్‌లో బుధవారం ట్యాంకర్ ద్వారా రంగు మారిన నీటిని సరఫరా స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిల్టర్ చేయకుండా నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుభ్రం చేసిన రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి క్రీస్తు సువార్త రక్షణ సభలు

పెంటపాడు: ఈ నెల 22 నుంచి మూడు రోజుల పాటు పడాల వాక్యజ్యోతి ఆలయ ప్రాంగణ గ్రౌండ్‌లో క్రీస్తు సువార్త రక్షణ స్వస్థత సభలు నిర్వహించనున్నట్లు జిల్లా పాస్టర్ల సంఘ అధ్యక్షుడు కె.జాజిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ వ్యవస్థాపకురాలు ప్రవక్తిని కొమ్మిశెట్టి అమ్మాజీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ సభలకు హైదరాబాద్‌కు చెందిన అంతర్జాతీయ వర్తమానికులు బ్రదర్ అనిల్‌కుమార్, హైదరాబాద్ కల్వరి చర్చికి చెందిన జోసఫ్ ప్రకాష్, బ్రదర్ ఎనోష్‌కుమార్ సభలలో దేవుని వాక్యం బోధిస్తారన్నారు.